**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 26.05.2017.**

# విజయవాడ పోలీసులకు రెండు విభాగాలలో ఫిక్కి పురస్కారాలు

ది.25.05.2017న ఢిల్లీలో ఫిక్కి స్మార్ట్ పోలీసింగ్ - 2017 అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు వ్యవస్థలోని వివిధ విభాగాలలో అనుసరిస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాయనం చేసి ఫిక్కి ఈ అవార్డులను ప్రధానం చేస్తుంది.

ఈ సంవత్సరం దేశమంతటా కలిపి 146 ఆచరణలకు సంబందించిన దరకాస్తులు అందాయి వీటిలో అత్యంత ఆధరణపోందిన 47 ఆచరణలను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో ఈ క్రింద తెలిపిన రెండు ఆచరణలు విజయవాడ పోలీసులవే కావడం విశేషం.

**<u>కోర్టుమానిటరింగ్ సిస్టమ్ ( సి.యం.యస్):-</u>** ఈ విధానాన్ని విజయవాడ పోలీసులు 2005లో ప్రవేశపెట్టారు. ఈ సి.యం.యస్.ద్వారా నగర పోలీసుల పరిధిలోని వివిధ కేసుల స్థితిగతుల గురించి తెలుసుకుంటున్నారు. న్యాయస్థానాలలో కేసుల పర్యవేక్షణ సులువుగా ఉంటుంది. కోర్టులకు వెళ్ళవలిసిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఆ కేసు వాయిదా గురించి ఒక సంక్షిప్త సందేశం వారి ఫోన్లకు వెళుతుంది. పి.టి కేసులు, సమన్లజారీ, నాన్ బెయిలబుల్ కేసుల అమలు వంటి వివరాలు సి.యం.యస్ ద్వారా త్వరితగతిన తెలిసిపోతుంది. కోర్టుకేసుల పర్యవేక్షణ కోసమే కాకుండా, కేసుల పెండిగ్ వివరాలు మరియు నిందితులకు సంబందించిన సమగ్ర నేర చరిత్ర తెలుస్తుంది. ఈ వ్యవస్థ అంతా సి.డి.ఐ.సి మరియు సి.సిఆర్.బి. డేటాలతో అనుసందానం అయ్యిఉంటుంది. దీని వలన పరిశోధనాధికారికి పని సులువుగా అవుతుంది. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లవారిగా ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వారి వద్ద ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నవి అన్న విషయాలు తెలుస్తాయి. ఇందుకుగాను ఈ సంవత్సరం సి.యం.యస్‌కు ఫిక్కి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.

**<u>ఈ - ట్రాఫిక్ చలాన్:-</u>** ట్రాఫిక్ గమనాకి ఎటువంటి ఇబ్బంది కలగించకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారికి నగరంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన కెమేరాల ద్వారా ఫోటోలను తీసి నేరుగా వాహనచోదకుడి చిరునామాకు చలానాను పంపించడం ఒక నవ్య ఆలోచన. ఈ విధానాన్ని విజయవాడ పోలీసులు 2015లో ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారికి సంక్షింప్త సమాచారం మరియు ఫోటో ఐడెంటిటీ ప్రూఫ్‌తో వారికి ఆన్‌లైన్‌లో పంపించి ఆన్‌లైన్‌లో చలానాలను కట్టించుకోవండం జరుగుతుంది. గతంలో అయితే ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినవారు ట్రాఫిక్ డి.సి.పి.కార్యాలయనికి వచ్చి చలానాలను కట్టవల్సివచ్చేది. ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఈ చలాన్ ద్వారా ఆన్‌లైన్‌లోనే వారి చలాన్‌లను చూసుకుని ఆన్‌లైన్‌లోనే కట్టుకునేవిధంగా వారికి వెసులుబాటు కల్పించడం జరిగింది. అంతేకాకుండా నాల్గవ సింహంలో కూడా ట్రాఫిక్ ఈ చలాన్‌లను వివరాలను పోందుపరచడం జరిగింది. ఇందుకుగాను ఈ సంవత్సరం ట్రాఫిక్ ఈ చలాన్‌కు ఫిక్కి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.

విజయవాడ పోలీసులకు వచ్చిన ఈ రెండు అవార్డులను ది.25.05.2017 గురువారం నాడు నగర పోలీస్ కమీషనర్ వారి తరుపున డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ గారు ఫిక్కి చైర్మన్ వైకే మోది, కేంద్రహోంశాఖ మాజీ కార్యదర్శి జి.కే.పిళ్ళై వారి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

ఈ సందర్భంగా ఈ రోజు ఎ.పి.డి.జి.పి.గారు తమ కార్యాలయంలో విజయవాడ నగర సి.పి. శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారిని అభినందించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించే దిశగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని నగర కమీషనర్ గారు తెలిపారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన అధికారులకు మరియు సిబ్బందికి అందరికి అభినందనలు తెలిపారు.

---xx---